


## సింగరేణి సంస్థ చేసిన అన్యాయానికి నా కొడుకు నేపాల్ దేశం బాట పట్టాడు

- దేశ పాలకుల పై నమ్మకం పోయింది..

-అందుకే సైకిల్ పై నేపాల్ దేశం వెళుతున్న సంజయ్ లోద్

వివరాలు 2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం, 23 జూలై
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# పెద్దవాగు' నిర్వాసితులందరినీ ఆదుకుంటా





-ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం

-ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం

-నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం

- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు

-రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన

-51 మంది ముంపు నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)

2లో..





## జూలూరుపాడు “పొలిమేర రోడ్డు” రాకపోకలు బంద్

-అభివృద్ధికి నోచుకొని వందేళ్ళ చరిత్ర కలిగిన రోడ్డు

- ప్రతి ఏటా వర్షాకాలంలో పెద్ద సమస్య

-పట్టించుకోని పాలకులు, ప్రజాప్రతినిధులు

2లో..



2లో..

## సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలి

- పునరావాస కేంద్రాలుగా పార్టీ కార్యాలయాలను సిద్ధం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపు

## అమ్మను ఆదుకున్న పోలీస్ అన్నలు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్):** ఖాకీల గుండెల్లో కరుకుదనమే కాదు మానవత్వం కూడా ఉన్నదని నిరూపించారు కోబ్రా 205 బెటాలియన్ కు చెందిన జవానులు. ఆపదలో ఉన్న బాలింతను ఎంతో శ్రమకోర్చి సరైన సమయంలో ఆసుపత్రికి చేర్చారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ నంబి గ్రామ పరిధిలోని నయాపారాలో



మిగతా 2లో

# పెద్దవాగు' నిర్వాసితులందరినీ ఆదుకుంటాం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) –**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అదుకుంటుందన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు.

–అధికారులకు నోటీసులిచ్చాం..

ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.

–భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశం

పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు.

–ఆంధ్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి..

41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి సంస్థ చేసిన అన్యాయానికి నా కొడుకు నేపాల్ దేశం బాట పట్టాడు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జే కే 5 ఓపెన్ కాస్ట్ కింద భూములు కోల్పోయిన తమకు సింగరేణి సంస్థ ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురి అయిన మా కుమారుడు ఈ దేశ, రాష్ట్ర పాలకులపై విరక్తి చెంది నేపాల్ దేశానికి బయలుదేరి వెళ్లాడని సుందర్ లాల్ లోద్ పేర్కొన్నారు. గత ఐదారేళ్లుగా సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్న మా భూమికి పరిహారాన్ని ఇవ్వాలని పోరాటం చేస్తున్నప్పటికీ సింగరేణి యజమాన్యం పట్టించుకోలేదని ఆయన వాపోయాడు. జిల్లా కలెక్టర్, సింగరేణి సీ అండ్ ఎండి, కేంద్ర,రాష్ట్ర మంత్రులకు, తెలంగాణ ముఖ్యమంత్రి కి సైతం తమ గోడు వినిపించినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదని సుందర్లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ విషయమై తాను స్థానిక గోవింద సెంటర్లోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నం చేయడంతో కింద నుండి పోలీస్, సింగరేణి అధికారులు తనకు న్యాయం చేస్తామని చెప్పడంతో టవర్ దిగానని ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తమకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో జీవనోపాధిగా ఎంచుకున్న ఎడ్ల బండికి సింగరేణి సంస్థ అన్యాయం చేసిందంటూ ఒక ఫ్లెక్సీ కట్టి తిరుగుతుండగా ఎస్ అండ్ పిసి వారు తమను అనేక విధాలుగా వేధించారని, ఇటీవల పూస పెల్లి అడవి నుండి తాను ఎడ్ల బండి తీసుకుని వస్తుండగా ఇల్లందు ఎస్ అండ్ పిసి వారు అటకాయించి వేధిస్తుండటంతో బండి ఎడ్లను వదిలేసి ఇంటికి వచ్చానని సుందర్ లాల్ పేర్కొన్నారు. అయితే ఇవన్నీ కళ్లారా చూస్తున్న తన కుమారుని గుండె చలించిపోయి తమ గోడును ఏ అధికారి రాజకీయ నాయకుడు పట్టించుకోవడం లేదని మనస్థాపన చెంది ఎవరికి చెప్పకుండా, ఈ దేశంలోనే ఉండకూడదనే నిర్ణయం తీసుకొని నేపాలకు బయలుదేరి వెళ్లారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఎంత ప్రాదయబడిన వినకుండా తమకు చెప్పకుండానే సైకిల్ పై బయలుదేరి వెళ్లాడని అన్నారు. తమ రోదనను ఎవరికి వినిపించాలో అర్థం కావడం లేదని, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడు నేపాల్ దేశానికి వెళ్లడానికి సింగరేణి వారి వేధింపులే కారణమని ఆయన పేర్కొన్నారు.

–దేశ పాలకులపై నమ్మకం పోయింది.... అందుకే నేపాల్ వెళుతున్న.... సంజయ్ లోద్

తమ భూముల నష్టపరిహారం విషయంలో సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగానే తాను దేశం వదిలి నేపాల్ దేశానికి బయలుదేరి వెళ్తున్నానని సుందర్ లాల్ లోద్ కుమారుడైన సంజయ్ లోద్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. స్థానిక, జిల్లా,రాష్ట్ర, దేశ నాయకులకు తమ గోడు వినిపించినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోలేదని, కాబట్టి మనస్థాపానికి గురి అయిన తాను సైకిల్ పై నేపాల్ కు బయలుదేరి వెళుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ బార్డర్ నుండి చేసిన వీడియో లో ఇలా ఉంది. ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ సార్... నేను ఎడ్ల బండి నడుపుకుంటున్న సుందర్ లాల్ లోద్ కుమారున్ని... తెలంగాణను వదిలి వెళ్తున్నానని తనకు బాధగా లేదని, కానీ మా తాత, ముత్తాతలు వచ్చి ఆనాడు ఇల్లందులో బొగ్గు వెలికి తీస్తేనే ఈనాడు మీరంతా సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్నారని, మా భూమి విషయంలో జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి సైతం న్యాయం చేస్తారన్న నమ్మకం పోయిందని, ఈ దేశంలో బతకలేకనే తాను దేశం విడిచి వెళ్తున్నానని పేర్కొన్నారు.

# అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

అతి భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలిశ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మరో మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖా హెచ్చరికల నేపథ్యంలో బలహీనంగా వున్న చెరువులు, వాగులు, వంతెనలు, కుంటలు తెగే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతాలకు వెళ్ళే పరిస్థితుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలతో రహదారుల గుంటల్లో నీరు నిండి, వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అధికారులు పరిసరాలను పరిశుభ్రంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలనీ, వైద్య అధికారులు చికిత్సకు అవసరం అయ్యే మందులు అందుబాటులో ఉంచాలని కొత్వాల కోరారు.

# జూలూరుపాడు "పొలిమేర రోడ్డు" రాకపోకలు బంద్

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –**



వందేళ్ల చరిత్ర కలిగిన పొలిమేర రోడ్డు.. మండల కేంద్రమైన జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల సరిహద్దు రహ దారి.. రెండు గ్రామాలకు సరిహద్దుగా ఉన్న పొలిమేర రోడ్డు ఏళ్లనాటి నుంచి అభివృద్ధికి నోచుకోవడం లేదు.ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలోని పొలిమేర రహదారిని సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రెండు రెవిన్యూ గ్రామాలకు సరిహద్దుగా ఉన్న పొలిమేర రోడ్డును రైతులు పొలాలకు వెళ్లేందుకు తరాల నుంచి ఉపయోగిస్తున్నారు. మండల కేంద్రంలో కొత్తగూడెం, తల్లాడ వెళ్ళే రాష్ట్రీయ రహదారికి సమీపంలో పొలిమేర రోడ్డు ఉంది. ఎర్రచెరువు నుంచి ప్రధాన రహదారిని కలుపుకుంటూ ఎర్రగుట్ట వరకు పొలిమేర రోడ్డుపైన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ రోడ్డు బురద మయంగా మారుతుంటుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు, మోకాళ్ళలోతు బురద కావడంతో నడవడానికి వీలులేకుండా మారుతుంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో పొలిమేర రోడ్డుపై పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రధాన రహదారి బిటి రోడ్డుపై రైతులు, పశువులు, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై రాకపోకల కారణంగా ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతున్నామని రైతులు వాపోతున్నారు. తరాల నాటి పొలిమేర రోడ్డు దుస్థితిని పరిశీలించిన నాటి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ చొరవతో గత మూడు ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం నుంచి రూ 60 లక్షలు ప్రత్యేక నిధులను మంజూరు చేశారు. దీంతో జూలూరుపాడు ఎస్సీ కాలనీ నుంచి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ చొరవ కారణంగా కిలోమీటర్ మేర సిమెంట్ రహదారిని నిర్మించారు. ఈ నిర్మాణం కారణంగా కొంతమేర ప్రజల రోడ్డు సమస్య తీరినట్లయింది. దీనికి అనుసంధానంగా ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వరకు కేవలం కిలోమీటర్ అస్తవ్యస్తంగా ఉన్న మట్టి రోడ్డును మెటల్ రోడ్డు లేదా సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు పాలకులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలు ఆరోపణలు తలెత్తుతున్నాయి. అభివృద్ధికి నోచుకోక పూర్తిగా రాకపోకలు నిలిచిపోయిన పొలిమేర రోడ్డును అభివృద్ధి చేసేందుకు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

# నాటుసారా స్థావరంపై ఎస్సై రాణా ప్రతాప్ దాడి

**–6 లీటర్లు నాటు సారా స్వాధీనం ,ఒకరిపై కేసు నమోదు**

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ )**

మండల పరిధిలోని గోపా తండాలో సోమవారం రాత్రి జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ నాటు సారా తయారు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై తన సిబ్బందితో గోపాతండా లోని బానోత్ మంగి ఇంట్లో తనిఖీ చేసి నిషేధించబడిన 6 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేస్తున్న మంగి పై కేసు నమోదు చేశారు.నాటుసారా తయారు చేస్తున్న వారిని ఉపేక్షించేది లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తామని హెచ్చరించారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ దయానంద్, కానిస్టేబుళ్లు కుటుంబ రావు,సురేష్,రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జియం గురువయ్యకు ఆత్మీయ సన్మానం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల పదవీ విరమణ పొందనున్న జియం (సేఫ్టీ) కార్పొరేట్ గురువయ్య ను సింగరేణి ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఏరియా అధికారులు శాలువా, పుష్ప గుచ్చం, జ్ఞాపిక అందజేసి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ గురువయ్య సింగరేణి సంస్థ నందు వివిధ హోదాలలో పని చేసిశారని, ఐ.టి అప్లికేషన్స్ పునరుద్ధరణ చేయడానికి కృషి చూశారన్నారు. అదే విధంగా ప్రాజెక్ట్ ప్లానింగ్, రిసోర్స్ డెవలప్మెంట్, జియం (సేఫ్టీ) కార్పొరేట్ నందు విధులు నిర్వహిస్తూ తన మార్క్ ను కొనసాగించారు. సంస్థ నందు అతి ప్రమాదాలను నిర్మూలించే%శీ%దుకు నూతన విధానాలతో ఉద్యోగుల భద్రతకు కొత్త కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. అధికారులకు, ఉద్యోగులకు రక్షణపై పూర్తి స్థాయిలో అవగాహనా పెంపొందించారనీ, ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న వారు సింగరేణి సంస్థ నందు సుదీర్ఘకాలం జియం (సేఫ్టీ) కార్పొరేట్ గా అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందరన్నారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూజియం మల్లారపు మల్లయ్య, కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ నరసింహా రాజు, కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ శివ శంకర్, డిజియం(సివిల్) రవికుమార్, డిజియం(సర్వే) బాలాజీ నాయుడు, ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, పూర్ణ చందర్, మధు బాబు, మహేష్, యూసఫ్, క్రిస్టాఫర్, పవన్, నాగేశ్వర రావు, శివకుమార్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం హెల్మెట్ల పంపిణీ





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మిట్టగూడెం హై స్కూల్ లో 2004 వ సంవత్సరం లో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు గత నెల రోడ్డు ప్రమాదం లో మరణించిన వారి స్నేహితుడు ఆలం రాజు జ్ఞాపకార్థం హెల్మెట్ ల పంపిణీ చేశారు. సోమవారం మిట్టగూడెం హై స్కూల్ లో పూర్వ విద్యార్థులు వారితో పాటు చదువుకున్న తోటి స్నేహితులందరికీ గురు పౌర్ణమి సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువును సన్మానించి ఆ గురువు చేతుల మీదుగా హెల్మెట్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి ఉపాధ్యాయురాలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఈ రోజు వారు తమ మిత్రుడిని కోల్పోయారని కాబట్టి రోడ్డు ప్రయాణం చేసే ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,ఇంకా ఇలాంటి ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు వారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు కంజర్ల వాణి, పూర్వ విద్యార్థులు అనిల్, మహేష్, రాజు, జానికిరావు, విజయ్, శ్రీను, నరేష్, మోహన్ రెడ్డి, వర ప్రకాష్, వెంకన్నజగన్, రాజేష్, వెంకట్రావు, నరేష్, శంకర్,సాంబయ్య, అబ్దుల్ పాషా, సురేష్ లు పాల్గొన్నారు.

## నగేష్ కుమార్ ను ఘనంగా సన్మానించిన ఇల్లందు ఆర్య వైశ్య సంఘ నేతలు





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన ఎలుగూరి నగేష్ కుమార్ ను ఇల్లందు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందు పట్టణానికి చెందిన యెలుగూరి నగేష్ కుమార్ కు పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఇల్లందు మండలానికి చెందిన 41 మంది సభ్యులకు పదవులు ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ల సహకారంతో మండలంలో ఉన్న పేద ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందే విధంగా కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నగేష్ కుమార్ మాట్లాడుతూ తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఈ రెండు సంవత్సరాల్లో జిల్లా మొత్తం పర్యటించి ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడికి మహాసభ సభ్యత్వం కలిగి ఉండే విధంగా చూస్తానని, పేద ఆర్యవైశ్యులకు మహాసభ సభ్యత్వం ఉచితంగా అందేలా కృషి చేస్తానని అన్నారు. పేద ఆర్యవైశ్యులకు తన వంతు ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, వాటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు సమాజానికి, ఆర్యవైశ్య సంఘానికి చేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. పేద ఆర్యవైశ్య విద్యార్థుల చదువుల కొరకు రాష్ట్ర మహాసభ తరపు నుండి ఆర్థికంగా సహకారమందే విధంగా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో ఏ ఆర్యవైశ్యుడికి ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి వారికి తగు న్యాయం జరిగేంత వరకు వారి వెంట నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు కందె రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లాడ సాయి, గౌరిశెట్టి పురుషోత్తం, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, సముద్రాల రత్నాకర్, ఓరిగంటి పవన్, తాటిపల్లి సుబ్బారావు, బసవయ్య, గోరంట్ల విజయ్, గౌరిశెట్టి నగేష్, గందె సురేష్, నాగరాజు, సాత్విక్, కందె శ్రీనివాస్, రామిడి శంకర్, తల్లాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ,మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక





అదేవిధంగా

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణంలో నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్ సోమవారం ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం, ఉపాధ్యక్షులుగా బొమ్మిడి నాగేష్– నల్గొండ,ప్రధాన కార్యదర్శిగా ఈ.నరేష్–పెద్దపల్లి, సహాయకార్యదర్శిగా పాంద్రాల సంతోష్– మంచిర్యాల, కోశాధికారిగాబానోత్ లచ్చిరాం– మహబూబాబాద్, కార్యవర్గ సభ్యులుగా డి.మోహన్ రావు,మోత్కూరి మల్లికార్జునరావు,ఎనగంటి రమేష్– భద్రాద్రి కొత్తగూడెం, కూసు నాగరాజు– సూర్యాపేట,బి.కొమరయ్య– ఎడ్ల రవి, పెద్దపల్లి,కొర్ర మంగ్ర, హైదరాబాద్, పెద్దాపురం సదయ్య– మందమర్రి,మహంకాళి ఉప్పలయ్య, ఖమ్మం అల్లి యాకాంబ్రం– మహబూబాబాద్ లను ఎన్నుకున్నట్లు జనార్దన్ తెలిపారు. అనంతరం మహాసభ ఆటో మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,నూతన మోటార్ వెహికల్ చట్టాన్ని, హిట్, రన్ చట్టాన్ని రద్దు చేయాలని,ఆటో మోటార్ కార్మికులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని తీర్మానం చేసారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ 12వేలు ప్రతి ఆటో డ్రైవర్ కి ఇవ్వాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, డ్రైవర్లపై వేస్తున్న పెనాల్టీలను, పన్నులను రద్దు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మహాసభ తీర్మానాలను చేసిందని జనార్దన్ తెలిపారు.

## సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలి

- పునరావాస కేంద్రాలుగా పార్టీ కార్యాలయాలను సిద్ధం చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపు



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – భారీ వర్షాలు, వరదలతో గోదావరి పరివాహక ప్రాంతాలతోపాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను సహాయ, సహకారాలు అందించి అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు, రెడ్ షర్ట్ వాలంటీర్లకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఆయన మాట్లాడుతూ గోదావరినది మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ఉధృతంగా ప్రవహిస్తోందని, ఇప్పటికే చాలా ఏజెన్సీ గ్రామాలు వరదల్లో చిక్కుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితిలో బాధితులకు అండగా నిలవాలని, ప్రభుత్వ అధికారులను సంప్రదించి వారితోపాటు సహాయకచర్యల్లో పాల్గొనాలని కోరారు. అధికార అధికారయంత్రాంగం స్పందిస్తున్నతీరును స్వాగతిస్తున్నామని, వర్షాలు తగ్గుముఖం పెట్టేవరకు సేవలను కొనసాగించాలని కోరారు. నిర్వాసితుల సంఖ్యకు అనుగుణంగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. మండల, పట్టణ, గ్రామస్థాయి పార్టీ కార్యాలయాలను పునరావాస కేంద్రాలు నిర్వహించేందుకు సిద్ధం చేసి అధికారులకు సమాచారం అందించాలని పార్టీ నాయకత్వానికి సూచించారు. జన, భోజనవసతి ఏర్పాటుకు కావాల్సిన వనరులు సమకూర్చికొని సిద్ధంగా ఉండాలన్నారు. వైద్యశాఖకు సమాచారం అందించి ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసేవిధంగా కృషి చేయడంతోపాటు పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు గ్రామపంచాయతి, మున్సిపల్ శాఖలను అప్రమత్తం చేయాలనీ కోరారు.

## గోదావరి ముంపు ప్రాంతాలను పరిశీలించిన పోలీస్, రెవెన్యూ అధికారులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలం పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతాలైన పాములపల్లి, కుమ్మరి గూడెం, బట్టిల గుంపు గ్రామాల లో మణుగూరు డీ ఎస్పీ రవీందర్ రెడ్డి స్పీమవరం పర్యటించారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన లు పాటించాలని ఎలాంటి ఇబ్బందులూ ఎదురైన అధికారుల దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై లు సురేష్, తిరుపతి రావు, తహసీల్దార్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగానికి నిధులు కేటాయించాలి – ఏఐఎస్ఎఫ్




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** విద్యారంగానికి ఈ ఏడాది బడ్జెట్లో కేంద్రం 10%, రాష్ట్రం 30% నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్యా మనోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు ఉండాలాన్నారు. మోడీ ప్రభుత్వం గత 10 ఏళ్లుగా విద్యకు సరైన నిధులు కేటాయించలేదని ఈ సంవత్సరం అయినా అధికంగా నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీల ప్రకారంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, ఐఐటీ, ఐఐఎం లాంటి విద్యాసంస్థలు తెలంగాణలో ఏర్పాటు చేయాల్సి ఉండగా చేయలేదని ఈ సంవత్సరమైనా ఆ దిశగా హామీల అమలు చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నరేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యకు 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## గత మూడు రోజుల కురుస్తున్న వర్షాల వల్ల వాగులు పరిశీలిస్తున్న సిఐ వెంకటేశ్వరావు



**కరకగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** మండలం లోని గత మూడు రోజుల క్రితం కురుస్తున్న వర్షాల వల్ల సిఐ వెంకటేశ్వరావు తక్షణమే స్పందించి అక్కడి వాగులు, వంకలను పరిశీలించారు. వరద ముప్పు పెరగడంతో స్థానిక ప్రజల భద్రత కోసం ఆయన అనేక చర్యలు చేపట్టాలని కోరారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించి, తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని, సిఐ వెంకటేశ్వరావు స్థానిక అధికారులతో కలిసి వాగులు, వంకల పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు చేపట్టారు. తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ చర్యలు వలన వర్షాల ప్రభావం తగ్గించి, ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు. ఎస్సై రాజ్ కుమార్, ఎస్సై రాజేందర్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి పథకంలో డబ్బులు పడటం లేదు

### –నిరసన తెలిపిన కూలీలు




**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ ఉపాధి హామీ పథకంలొ పనిచేసిన తమకు పని రోజులకు సంబంధించిన కూలి డబ్బులు పడలేదని ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలు సంబంధిత కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. జూలూరుపాడు గ్రామానికి చెందిన 25 మంది కూలీలు జాతీయ ఉపాధి హామీ పథకంలో 45 రోజులు పనిచేసిన రోజులకు సంబంధించిన డబ్బులు తమ ఖాతాల్లో పడలేదని వాపోయారు. జాతీయ ఉపాధి పనులు నిలిచిపోయి సుమారు రెండు నెలలు కావస్తున్న నేటి వరకు ప్రభుత్వం,అధికారులు తమ ఖాతాల్లో డబ్బులను జమ చేయలేదని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన డబ్బులు పై అధికారులను సంప్రదిస్తే తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రెక్కడితే కానీ డొక్కాడని తమలాంటి పేదలతో ప్రభుత్వ అధికారులు ఇలా వ్యవహరించడం తగదన్నారు. జాతీయ ఉపాధి హామీ కూలీలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథక ఏపీవో రవికుమార్ ను వివరణ కోరగా ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులు జరిగే సమయంలోనే ప్రతి వారం ఆన్లైన్ లొ నమోదు చేశామని తెలిపారు. విషయాన్నీ సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ముదిగొండ రాధా,పాయం వెంకటరమణ, మల్కం వెంకటలక్ష్మి, ముదిగొండ హైమావతి, కొండెం జోగారాణి, రమాదేవి,అనసూర్య, రేగళ్ల నరసింహారావు, గుర్రం అనంతరాములు, షేక్ ఇమాంబి, జాహీదా, షాహినా, అక్కమ్మ, వీరమ్మ, పదం కమలమ్మ, నాగమ్మ, బూరం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు 2024– 2025 ఆర్థిక సంవత్సరం సంబంధించి ప్రవేశపెట్టే బడ్జెట్ లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి కోరారు. సోమవారం పవన్ సాయి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు జరగాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా విద్యకు సరైన నిధులు ఇవ్వలేదని ఈ బడ్జెట్ లోనైనా విద్యకు అధికంగా నిధులు కేటాయించాలని తెలంగాణ విభజన హామీల ప్రకారం తెలంగాణలో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఐఐఐటీ,ఐఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు తెలంగాణ లో ఏర్పాటు చేయాలని, విభజన చట్టం లో ఉన్న ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని, ఈ బడ్జెట్లో విభజన చట్టంలో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకి కేటాయించాలన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నిధులు కేటాయించిందని, అంగన్ వాడి కేంద్రాల్లోనే మూడవ తరగతి వరకు విద్య చదువుకొని తర్వాత ప్రభుత్వ పాఠశాలలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, బిజెపి తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా లోపాల పుట్ట అని ఈ జాతీయ విద్యా విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకించిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గోదావరి వరదలకు ప్రజలు అధైర్య పడొద్దు ఆదుకుంటాం

### –రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** గోదావరి వరదల వలన ముప్పు ప్రాంత ప్రజలు అధైర్య పడవద్దు ఆదుకుంటామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం గోమ్మూరు వద్ద గోదావరిని వరద ప్రాంతాన్ని పరిశీలించి ఎగువ ప్రాంతములో కురుస్తున్న వరద పరిస్థితులను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లను అడిగి తెలుసుకున్నారు. గోదావరి వరదల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి వరద పరిస్థితిని ప్రజలకు వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డి ఆర్ఐలు నరసింహారావు ముత్తయ్య కాంగ్రెస్ నాయకులు భజన సతీష్ ,మందా నాగరాజు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బర్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).** మండల కేంద్రంలోని వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి జన్మ నక్షత్రాన్ని (శ్రవణా నక్షత్రం) పురస్కరించుకొని సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో హోమగుండంలో నెయ్యి, సమిధులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన సుదర్శన హోమం ప్రాముఖ్యత, విశిష్ట గురించి వివరించారు. కోరికలను నెరవేర్చి, ఆరోగ్యం, సంపద, శాంతి, శ్రేయస్సును అందించే అత్యంత శక్తివంతమైన హోమం సుదర్శన హోమం అని, ఈ హోమం చేపించడం వలన అన్ని రకాల ఆర్థిక సమస్యలు అడ్డంకులను తొలగించి విజయవంతం చేసే శక్తివంతమైన హోమం అన్నారు. ఈ హోమం జరిపించిన , తిలకించిన అన్ని రకాల దోష నివారణ జరుగుతుందని తెలిపారు. హోమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతినెల శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హోమం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. హోమంలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది 8008184555, 9701951243 ,9912325329, 9849727108, ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఓల్డ్ బస్టాండ్‌లో డైనింగ్ హాల్‌ను ఏర్పాటు చేసిన ఆర్ఎం సరిరాం



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో మద్యాహ్నం వేళా ఆర్టీసీ కండక్టర్ లు,డ్రైవర్లు కూర్చొని భోజనం చేసేందుకు వీలుగా ఆర్టీసీ ఆర్ఎం సరిరాం డైనింగ్ హాల్ ను ఏర్పాటు చేశారు. సోమవారం డైనింగ్ హాల్ ను ఆర్ఎం,మహిళ కండక్టర్ చే ప్రారంభింప చేశారు.ఇటీవల పాత బస్టాండ్ మూతబడి,పున ప్రారంభమైన రెండేళ్ల నుంచి ఆర్టీసీ ఉద్యోగులు బస్సు లలోనే కూర్చొని భోజనం చేసే వారు.ఇందుకు స్పందించి ఆర్టీసీ ఉద్యోగుల సౌకర్యార్థం దృశ్య, ఆర్ఎం మానవతా దృక్పథంతో ఆలోచించి డైనింగ్ ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్,సూపర్ వైజర్లు,ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రఘునాథ పాలెం సీఐగా బాధ్యతలు చేపట్టిన ఉస్మాన్ షరీఫ్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎండీ. ఉస్మాన్ షరీఫ్ సోమవారం నూతన బాధ్యతలు చేపట్టారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ లో పని చేస్తున్న ఉస్మాన్ షరీఫ్ రఘునాథ పాలెం సీఐ గా వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐ గా పని చేసిన టి.శ్రీహరి ఖమ్మం మహిళ పోలీస్ స్టేషన్ సీఐ గా పోస్టింగ్ కల్పిస్తూ ఆశాఖ ఉత్తర్వులు జారీచేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డును సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, సూర్య బ్యూరో :**ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డులు సిహెచ్. నాగేశ్వరరావు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఆర్ ఐ కామరాజు,, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం బంక శ్రీను, నీరజా, నాగరాజు, రవి హెూంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్త న్యాయ చట్టాల్లో సవరణ చేయాలి



కొత్త న్యాయ చట్టాల్లో సవరణ చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారికి అడ్వకేట్ తాళ్లూరి దిలీప్ చౌదరి వినతిపత్రం .. కొత్త న్యాయ చట్టాల సవరణతో పాటు సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్స్ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు మీద కూడా గళమెత్తాలని వెంటనే సెంట్రల్ నోటరీస్ లను కాల్ ఫర్ చేయాలని తాళ్లూరి దిలీప్ చౌదరి ఖమ్మం బార్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని కోరారు.కొత్త న్యాయ చట్టాల సవరణలు తో పాటు సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్స్ తక్షణమే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ దృష్టికి తీసుకెళ్తానని అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్ మీద కూడా గల మెత్తుతామని బి ఆర్ ఎస్ పార్టీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ ,సంక్రాంతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన ఆర్జీలను పరిష్కారం, తిరస్కరణకు గురైతే, కారణం అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిష్కారానికి ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. కూసుమంచి మండలం, జీళ్ళచేరువు గ్రామానికి చెందిన అంబాల నరసయ్య, గ్రామంలో ఇండ్ల స్థలాలకు తాను భూమి ఇచ్చినట్లు, తనకు 3 ప్లాట్లు కేటాయించి, పట్టా ఇవ్వవలసినదిగా కోరగా, కూసుమంచి తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం నుండి పొట్టపింజర మాధవి, తన ఇంటి నెం. 1-57, ఈ నెల 16న వర్షాలకు కూలిపోయినట్లు సహాయం చేయాల్సిందిగా కోరగా, జెడ్పి సిఇఓ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం నాచారం నుండి కాట్రగడ్డ లలిత, తన రేషన్ కార్డ్ రిజెక్ట్ అయిందని, ఇట్టి విషయమై చర్యకై కోరగా, జిల్లా పౌరసరఫరాల అధికారిని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రామకృష్ణాపురం నుండి శనిగవరపు శ్రీనివాస్, తాను ప్రజాపాలన క్రింద గృహజ్యోతికి దరఖాస్తు చేసినట్లు, తనకు ఉచిత విద్యుత్ వచ్చేలా చూడాలని కోరగా, చింతకాని ఎంపిడిఓ ని తగుచర్యకై ఆదేశించారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం నుండి ఉసికల చిన్నిరాములు, తనకు దళితబంధు మంజూరు రెండో విడత మొత్తం ఇప్పించగలందులకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పి. చంద్రకళ, జూనియర్ లెక్చరర్, తాను మధిర నుండి ఖమ్మం బదిలీ అయినట్లు, కేంద్రీయ విద్యాలయంలో తన పిల్లలకు సీట్లు ఇప్పించగలందులకు కోరగా, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామం నుండి పి. మహేష్, తాను దివ్యా%శీ%గుడ నని, చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై ఆదేశించారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి నెల్లూరి ఇంద్ర, తన భర్త శ్రీనివాసరావు నవంబర్, 2014 లో చనిపోయినట్లు, తనకు చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామం నుండి బొడా బాబు, సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి, తన అనుమతి లేకుండా భూక్యా మాదా పేరుపై వచ్చిందని, అట్టి పాస్ బుక్ రద్దు చేసి తన పేరున ఇవ్వగలందులకు కోరగా, తహసీల్దార్ ని విచారణ కై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామం నుండి టీచర్స్ కాలని వాసులు, సర్వే నెం. 165/అ, 166/ఆ నందు అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా జి ప్లస్ 4 నిర్మాణం జరుగుతున్నట్లు, చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పుట్టకోట గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం నుండి చిన్నంశెట్టి రామారావు, తాను మరుగుజ్జు నని, ఏ పని చేయలేనని, ఉపాధికల్పన కు కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ని తగుచర్యకై ఆదేశించారు. తల్లాడ మండలం మల్సూర్ తాండ గ్రామం నుండి భూక్యా రాజగోపాల్, తనకు మీ సేవ కేంద్ర మంజూరు కు కోరగా, ఇడిఎం ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక శ్రీనివాస నగర్ నుండి యు. దేవి, తనకు జీవో 58 ద్వారా ఇంటిస్థలం ఇచ్చియున్నారని, అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు మంజూరు ఇవ్వగలందులకు కోరగా, జెడ్పి సిఇఓ ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామం నుండి కె. సుభద్ర, తమకు ప్రభుత్వం 1.14 ఎకరాల భూమి ఇచ్చినట్లు, అట్టి భూమి తమ స్వాధీనం లోనే ఉందని, పట్టా పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, పాల్గొన్నారు



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి









**ఖమ్మం, (సూర్య బ్యూరో):** నేలకొండపల్లి మండలంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణ, బోదులబండ గ్రామంలో భైరవునిపల్లి క్రాస్ రోడ్ నుండి పైనంపల్లి, బోదులబండ మీదుగా కోయగూడెం వరకు రూ. 790.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి, రూ. 10.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రహరీ గోడ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనులను చేపట్టి, అగ్రిమెంట్ ప్రకారం సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలతో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు రోజువారి పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నేలకొండపల్లి తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** వర్షాకాలం నీటి నిలువులపై దోమల లార్వాలు అభివృద్ధి చెంది మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియాసిస్ వంటి కీటక జనిత వ్యాధులు సంభవించే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల తహశీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, లకావత్ రాజు, మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల స్రవంతి లు తెలిపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడటంతో మండల తహశీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో లకావత్ రాజు, మండల వైద్యాధికారి డా. వేముల స్రవంతి, ఎంపీఓ శాస్త్రి లు పలు వీధుల్లోనూ డ్రైనేజీలను, ఇళ్లను పరిశీలించారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఇళ్ల ఆవరణ మరియు పరిసర ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టకపోతే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పరిశుభ్రతకు ప్రాధాన్య ఇవ్వాలని సూచించారు. వర్షాల వల్ల నిలువ ఉన్న నీటిపై దోమలు గుడ్లు పెట్టేందుకు ఆవాసాలుగా మారుతున్నాయని ఒకవేళ వాటిని తొలగించకపోతే దోమలు వృద్ధి చెంది అనేక వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను నివారించవచ్చునన్నారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బందిచే డ్రైనేజీలలో, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వారానికి ఒకసారి ఫాగింగ్ మరియు శానిటేషన్ పనులు ముమ్మరంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందిని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరావు, మండల గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం లో ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# సుమంత్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 22 :** పట్టణం , శాంతినగర్ కు చెందిన కొరకొప్పు సుమంత్ ఈ నెల 24 న (బుధవారం) , పై చదువుల నిమిత్తమై (ఎం ఎస్ చేయడానికి) అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం వేళ్ళుచున్న సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య శాంతినగర్ లోని వారి నివాస గృహానికి వెళ్ళి విద్యార్థి సుమంత్ ను శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, నిర్మల లను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, కట్టా అజయ్ కుమార్, కాటంనేని వెంకటేశ్వరరావు, దైవజనులు ఎనోష్ కుమార్, జీవన్ కుమార్, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు పెడకంటి రామకృష్ణ , కొరకొప్పు ప్రసాద్ , షేక్ కమ్లి సయ్యద్ అలీ , కట్టా అర్లప్ప, సీహెచ్ కిరణ్, బానోతు బాలు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యంగల వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, దార్ల నరసింహారావు, బొక్క వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్,సామేలు, నాగేశ్వరరావు, అజ్మీర జమలయ్య, పాలడుగు శంకర్రావు, పరిగడుపు రాము శాంతినగర్ కాలనీ వాసులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులుపై చర్చించిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పంచాయతి రాజ్ చీఫ్ ఇంజనీర్ వి. కనకరత్నంతో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భేటీ అయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చీఫ్ ఇంజనీర్ తో చర్చించారు. హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు, జరుగుతున్న అభివృద్ధి పనులగురించి వివరించారు. జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల మంజూరు గురించి చీఫ్ ఇంజనీర్ తో ఎమ్మెల్యే రాగమయి చర్చించారు.

# సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసు కొట్టివేత

### ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసును సోమవారం మధిర కోర్టులో కొట్టు వేశారని ఆ పార్టీ నాయకత్వం తెలిపింది. గత 8 సంవత్సరాల క్రితం మడుపల్లి గ్రామపంచాయతీని మున్సిపాలిటీలో విలినం చేయొద్దని చేసిన పోరాటానికి సిపిఎం నాయకులు పై స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో 13 మందిపై పెట్టిన కేసు, ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వగా, ఈ జడ్జిమెంట్లో కేసును తప్పుడు కేసుగా భావించి కొట్టివేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టి పోరాటాలు ఆపలేరని ప్రజల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టొద్దని ఆయన సందర్భంగా పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అక్కినాపురం తండా గ్రామంలో రైతు పొలంలో పామాయిల్ మొక్క నాటారు. అనంతరం అవగాహన కార్యక్రమానికి హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు పత్తి, మిర్చి, వరి పంటలతో పాటు అంతర్పంటగా పామాయిల్ వేసుకోవాలని కోరారు. రైతులకు గోద్రెజ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సబ్సిడీపై పామాయిల్ మొక్కలు, డ్రిప్ పైపులు అందిస్తుందని కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వీటితోపాటు కంపెనీ వారు రైతులకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని కోరారు. పామాయిల్ మొక్కలు వేసుకున్న 36 నెలలు దాటిన తర్వాత పంట చేతికి వస్తుందని అన్నారు. పామాయిల్ వేసుకున్న రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వారంలో వారి ఖాతాలోకి డబ్బులు వచ్చే విధంగా చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా గోద్రెజ్ కంపెనీ తరపున రైతులకు బోర్లు, మోటర్లు, ఫెన్సింగ్ తీగ లాంటివి కూడా సబ్సిడీ రూపంలో అందజేయాలన్నారు. మండలంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చేస్తానన్నారు. ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులందరికీ రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల్లోని రైతులకు పామాయిల్ మొక్కలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, గోద్రెజ్ కంపెనీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చావా వెంకటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్వీటీ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి రమణ, ఉద్యాన శాఖ వైరా అధికారి వేణు, ఏన్కూరు వ్యవసాయ అధికారి నరసింహారావు, వైస్ ఎంపీపీ పాశం శ్రీను, ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, చీరాల కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలునాయక్, నాయకులు మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరావు, ముట్టి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, కట్టా సత్యనారాయణ, ఎండ్రతి శ్రీను, మాదినేని లెనిన్, శోభ నాయక్, రోహిత్ సాయి, పంతగాని నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో NSS ప్రోగ్రాం



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ బి.తౌరియా ఆధ్వర్యంలో కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణం లో పెరిగిన పిచ్చి మొక్కలను విద్యార్థినీ విద్యార్థులు శ్రమదానం చేసి కళాశాల ఆవరణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి. జై దాస్ విద్యార్థిని విద్యార్థులకు కళాశాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

### లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి ఫైమూన్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు, తల సేమియా వ్యాధిగ్రస్తులు అనేక రకాలైన ఆపరేషన్ చేయించుకునే వారి అవసరం కోసం లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ చైర్మన్ ఎండి ఫైమూన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ నిధికి తరలించి గర్భిణీ స్త్రీలకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అనేక రకాలైన ఆపరేషన్ చేయించుకునే వారికి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి నుండి అందించబడుతుందన్నారు కావున మధిర పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఎలాంటి సందేహాలు ఉన్న 8985345485 ఈ ఫోన్ నంబర్ సంప్రదించగలరు.

# ఖమ్మం కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో

# బై పాస్ సర్జరీ సేవలు ప్రారంభం..

- అతి తక్కువ ఖర్చుతో హృద్రోగ బాధితులకు మెరుగైన వైద్య సేవలు
- మహా నగరాలలో అందుబాటులో ఉన్న సేవలు ఇప్పుడు ఖమ్మం కిమ్స్ లోనే
- బైపాస్ సర్జరీ థియేటర్ ను ప్రారంభించిన సీనియర్ పీడియాట్రిక్ హార్ట్ సర్జన్ డాక్టర్ కోనాసాంబమూర్తి







ఖమ్మం: జూలై 22: ఖమ్మం జిల్లా కేంద్రంలోని కిమ్స్ హాస్పటలలో గుండె శస్త్రచికిత్సకు చెందిన అత్యాధునిక వైద్యపరికరాలతో బై పాస్ సర్జరీ శస్త్రచికిత్స సేవల %ఐ% లామినార్ ఆపరేషన్ థియేటర్ ను సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెవెన్యూ శాఖ మంత్రి కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బాబు రెడ్డి లతో కలిసి ఉభయ తెలుగు రాష్ట్రాల సీనియర్ పీడియాట్రిక్ హార్ట్ సర్జన్ డాక్టర్ కోన సాంబమూర్తి, డాక్టర్ క్రిష్ణ కిషోర్ ప్రారంభించారు. బైపాస్ సర్జరీ థియేటర్ ప్రారంభోత్సవానికి ముందు అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బైపాస్ సర్జరీ సేవక థియేటర్ ను వారు ప్రారంభించారు. హృద్రోగ చికిత్స సేవలు పొందుతున్న వారి ఇన్ పేషెంట్ ఐసియు వార్డులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీసు ఇంచార్జి తూంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోనా సాంబమూర్తి, డాక్టర్ క్రిష్ణ కిషోర్ లు మాట్లాడారు.. మహానగరాలలో అందుబాటులో ఉన్న హృద్రోగ శస్త్ర చికిత్స థియేటర్లు, అత్యాధునిక వైద్య పరికరాలు ,అనుభవజ్ఞులైన గుండె వైద్యులు, ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని కిమ్స్ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సమీప జిల్లాలు, రాష్ట్ర ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిమ్స్ హాస్పిటల్లో బైపాస్ సర్జరీకి చెందిన ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేసుకోవడం, సేవలు అందించడం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఇదే తొలిసారి అని వారి పేర్కొన్నారు. హైదరాబాద్ , ముంబై, ఢిల్లీ , ప్రాంతాలలో జరిగే బైపాస్ (మికాస్) సర్జరీ కు వైద్య ఖర్చులు 8 నుంచి 10 లక్షల ఖర్చు అవుతున్న నేపథ్యంలో సామాజిక సేవ దృక్పథంతోనే 2 నుంచి 3లక్షల లోపు బైపాస్ సర్జరీకి తమ హాస్పిటల్ లో బైపాస్ సర్జరీ సేవలు అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సోదరుడు ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కిమ్స్ హాస్పిటల్లో నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న మేటి వైద్యశాలగా పేరు ప్రఖ్యాతులు పొందిన విషయం విధితమేనని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రిష్ణ కిషోర్, ఎముకల కీళ్ల వైద్యులు డాక్టర్ మల్లెంపాటి రవీంద్రనాథ్ చౌదరి, జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ రావేళ్ల రంజిత్, న్యూరో సర్జన్ వైద్యులు డాక్టర్ పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ మూరకొండ వినోద్ బాబు, జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ యార్లగడ్డ రజిత, ఓరల్ మాక్సిలో ఫేషియల్ వైద్య నిపుణులు డాక్టర్ శీలం శరిన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, కిమ్స్ హాస్పిటల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి

### లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో కోరిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




**ఖమ్మం, సూర్య బ్యూరో :** రాష్ట్రంలో నిర్వహణలో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉందని, మూడు కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, మూడు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా.. ఎంపీ ఈ మేరకు మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, జక్రాన్ పల్లి నిజామాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాల్లో నిర్మించాల్సి ఉందని తెలిపారు. బ్రౌన్ ఫీల్డ్ కు సంబంధించి మామునూరు– వరంగల్ అర్బన్ జిల్లా, బాసత్ నగర్ పెద్దపల్లి జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలో వినియోగంలోకి తేవాలని కోరారు. హైదరాబాద్ నుంచి ఎక్కువ దూరంలో ఉన్న జిల్లాల కోసం కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేశారు. ఎయిర్ పోర్టు అథారిటీ గతంలోనే భూ పటిష్టత, సాంకేతిక, ఇతర సర్వేలన్నీ పూర్తి చేసి.. ఆమోదం తెలిపిందని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు స్పందించి వీలైనంత త్వరలో తెలంగాణలో ఎయిర్పోర్టుల నిర్మాణం చేపట్టాలని, కనీసం రెండు వరకు పూర్తి చేయాలని ఈ సందర్భం గా ఎంపీ రఘురాంరెడ్డి కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి ప్రజల్లోనమ్మకం కలిగించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిస్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ లు డా. బి. రాంబాబు, డా. రాథోడ్ వినాయక్, డా. అమర్ సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం సూర్య బ్యూరో :** ముదిగొండ మండలం వెంకటాపురం వద్ద మాదాపురం కు చెందిన మాజీ ఎంపిటిసి దంపతులు ఇంటికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో గాయాలు... నేలకొండపల్లి పర్యటనకు వెళ్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను ప్రమర్శించి ఖమ్మం కిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాలని తెలిపి మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీనివాసరెడ్డి...